జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 19 డిసెంబర్ 2025
www.prajajyothinews.com

గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇలాఖాలో

# పాగావేసిన బిఆర్ఎస్

కాంగ్రెస్ పార్టీ చాలెంజ్ గా తీసుకొని ప్రచారం చేసిన ఫలితం శూన్యం



## ప్రజలకు సుపరిపాలన
# అందించాలి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- ఎమ్మెల్యేను కలిసిన కౌకుంట్ల, గుండాల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు

చేవెళ్ల డిసెంబర్ 18(ప్రజా జ్యోతి): నూతనంగా గెలుపొందిన సర్పంచులు ప్రజలకు సుపరిపాలన అందించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండలం లో గెలుపొందిన కౌకుంట్ల, గుండాల సర్పంచులు బార్ల పల్లి మల్లారెడ్డి,నక్క బుచ్చిరెడ్డి ఉప సర్పంచులు వార్డు సభ్యులతో కలిసి ఎమ్మెల్యేను

వివరాలు 3లో..

## జిల్లా కలెక్టర్ ను కలిసి హర్షం వ్యక్తంచేసి కృతజ్ఞతలు తెలిపినరంగారెడ్డి జిల్లా టీజీఓ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రామారావు శ్రీనేష్ కుమార్ నోరి



మహేశ్వరం, కలెక్టరేట్ 18, (ప్రజా జ్యోతి)హెచ్ఆర్ఏ 11% నుండి 24% కు పెరిగినందుకు జిల్లా కలెక్టర్ ను కలిసి హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపిన రంగారెడ్డి జిల్లా టీజీఓ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రామారావు, శ్రీనేష్ కుమార్ నోరి ఈరోజు జరిగిన రంగారెడ్డి జిల్లా టీజీవో కార్యవర్గ సమావే శంలో 24% హెచ్ఆర్ఏ పెరిగినందుకు జిల్లా కలెక్టర్ కు ఉద్యోగుల తరపున కృతజ్ఞతలు చెప్పాలని, ఈ విషయంలో సహకరించిన

## బిజెపి కేంద్ర ప్రభుత్వానికి కోర్టు తీర్పుచెంపపెట్టు

- న్యాయమే గెలుస్తుందనీ ధీమా
-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- శంషాబాద్ లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ధర్నా
-పాల్గొన్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి, సర్పంచులు

వివరాలు 4లో..



## తలకొండపల్లి సింగిల్ విండో డైరెక్టర్ పదవికి రాజీనామా

తలకొండపల్లి డిసెంబరు18 (ప్రజాజ్యోతి):తలకొండపల్లి సింగిల్ విండో డైరెక్టర్గా ఇటీవల బాధ్యతలు నిర్వహించిన కటికేల శేఖర్ యాదవ్ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా తలకొండపల్లి గ్రామ సర్పంచిగా గెలుపొందడంతో బుధవారం సింగిల్ విండో డైరెక్టర్

వివరాలు2లో..



## నూతన సర్పంచులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి

- గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

7లో..



# ఎల్లమ్మ చెరువుకు బౌండరీ ఏర్పాటు చేయండి

**- ఎఫ్టిఎల్, బఫర్ జోన్ ను అధికారులు నిర్ణయించి ఫెన్సింగ్ ను ఏర్పాటు చేయండి**

**- ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా తాము అభివృద్ధి చేస్తాం....తులసి వనం వాసులు**



**కూకట్ పల్లి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో భవ్య తులసీవనం అపార్ట్మెంట్ వాసులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. సేవ్ అవర్ లేక్ పేరిట ప్లకార్డ్లతో అపార్ట్మెంట్ లో నివాసం ఉండే అపార్ట్మెంట్ వాసులు ఎల్లమ్మ చెరువు వద్ద నిరసన తెలిపారు. చెరువులో డ్రైనేజీ నీరు కలవడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని వెల్లడించారు. ఇరిగేషన్ అధికారులకు తాము ఫిర్యాదు చేసిన వెంటనే డ్రైనేజీ నీరు కలవకుండా పనులు చేపట్టారని కానీ చెరువులో ఉన్న డ్రైనేజీ నీటితో చుట్టుపక్కల దుర్వాసనతో పాటు దోమలు విపరీతంగా పెరిగి ఆసుపత్రి పాలవాల్సి వస్తుందని అన్నారు. హైడ్రా ఉన్నతాధికారులు, జిహెచ్ఎంసి, ఇరిగేషన్, హెచ్ఎండిఏ అధికారులు ముందుకు వచ్చి చెరువు కు సంబంధించి అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేయాలని కోరారు. సి ఎస్ ఆర్ లో భాగంగా భవ్య తులసివనం కన్స్ట్రక్షన్స్ వారే చెరువును అభివృద్ధి చేయడంతో పాటు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ముందుకు వస్తామని ఈ సందర్భంగా తెలిపారు. చెరువుకు సంబంధించి ఎఫ్టిఎల్, బఫర్ జోన్ ను అధికారులు నిర్ణయించి ఫెన్సింగ్ చేసి ఇస్తే ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా తాము అభివృద్ధి చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ కె రెడ్డి, చంద్ర అల్లూరి, నాగకృష్ణ, వాసు, గణేష్, రాజిరెడ్డి, కనక దుర్గ, సువర్ణ లత, విజయ, ఈశ్వరి, నాగరాజు, కృష్ణారావు, భవ్యస్ తులసివనం, నవోదయ కాలనీ, జయ నగర్ కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్నప్పుడు ఐడిపిఎల్ భూ కబ్జా గుర్తుకు రాలేదా...ఎమ్మెల్యే కృష్ణారావు?

**- ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

**- 2021 లోనే కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది**



**బాలానగర్, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఐడిపిఎల్ భూ కబ్జా బాగోతాలపై విచారణ జరగకుండా చేసింది కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావువే అని ఇప్పుడు అధికారం పోయి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తన బండారం ఎక్కడ బయట పడుతుందోనని ముందుగానే గుమ్మడికాయల దొంగ ఎవరంటే సంకలు గుద్దుకున్నట్లు ఎమ్మెల్యే తానే ఐడిపిఎల్ భూములపై ముందుగా అధికారులకు లేఖ రాశానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐడిపిఎల్ భూ అక్రమాలపై మొదటగా ఫిర్యాదు చేసి విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన అధికారులను కోరింది తానేనని పేర్కొన్నారు. భూ ఆక్రమణలు జోరుగా సాగుతున్న సమయంలోనే తేదీ 13-09-2021న అప్పటి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కు, తేదీ 22-10-2021న మల్కాజిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపడితే ఎమ్మెల్యే భూభాగోతం బయటపడటం ఖాయమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఎమ్మెల్సీ కవితకు మధ్య జరిగిన ఒప్పందాలు ఏమి జరిగాయో ఎమ్మెల్యేనే చెప్పాలని కోరారు. ఎమ్మెల్సీ కవిత ఐడిపిఎల్ భూకబ్జా విషయాన్ని అప్పుడు ఎందుకు ఎమ్మెల్యే బయటకు చెప్పలేదని పేర్కొన్నారు. ఇద్దరి మధ్యా బేరసారాలు బెడిసి కొట్టడంతోనే ఐడిపిఎల్ భూకబ్జా బండారం బయట పడిందని అన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన టిడబ్ల్యుఎఫ్ నాయకులు

**- రాజేందర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం..**

**- టిడబ్ల్యుఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శేరీబాయి గణేష్,మైల సైదులు**





**తలకొండపల్లి డిసెంబరు18 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల సీనియర్ జర్నలిస్టు కీర్తిశేషులు తక్కళ్ళపల్లి రాజేందర్ కుటుంబాన్ని గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టిడబ్ల్యూజేఎఫ్) నాయకులు పరామర్శించారు.ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తక్కళ్ళపల్లి రాజేందర్ స్వగృహానికి గురువారం చేరుకున్న టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గణేష్ శేరీబాయి,మైల సైదులు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా కేపీ,జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహా రెడ్డి,షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్,తలకొండపల్లి జర్నలిస్టులు శంకర్,తిరుపతయ్య,శ్రీను,ఆమనగల్ విలేకరి శేఖర్ తదితరులు రాజేందర్ చిత్రపటానికి కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించారు.జర్నలిస్టు రాజేందర్ యొక్క తండ్రిగారైన కృష్ణయ్య,రాజేందర్ సతీమణి రమాదేవి,కూతురు జెస్సికా,కుమారులను టిడబ్ల్యుఎఫ్ నాయకులు పరామర్శించారు.రాజేందర్ జర్నలిస్టు వృత్తిలో ఎంతో మెరుగైన పాత్ర పోషించారని ఈ సందర్భంగా ఆయన సేవలను టిడబ్ల్యూజేఎఫ్ కొనియాడింది.తెలంగాణ ఉద్యమంలో కూడా కీలక భూమిక నిర్వహించారని,కల్వకుర్తి నియోజకవర్గంలో అనేకమందికి తలలో నాలుకలా వ్యవహరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాజేందర్ కుటుంబానికి టిడబ్ల్యూజేఎఫ్ సంఘం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు.విద్య,వైద్య తదితర విషయాలలో అతని కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.జర్నలిస్టుకు రావాల్సిన ప్రభుత్వం సంక్షేమ నిధి తదితర విషయాలలో ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించేందుకు కూడా యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు.ఎంతోమంది నాయకులతో ప్రజాప్రతినిధులతో రాజేందర్ కలిసి పనిచేసిన సందర్భాలు ఉన్నాయని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా అత్యంత సన్నిహితంగా ఉండేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాజేందర్ కుటుంబానికి పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామని టిడబ్ల్యుఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు..

## గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇలాఖాలో పాగావేసిన బిఆర్ఎస్

**కాంగ్రెస్ పార్టీ చాలెంజ్ గా తీసుకొని ప్రచారం చేసిన ఫలితం శూన్యం**



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్18(ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని అనాజ్ పూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుగాలి వీచింది.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఏర్పుల సుశీల,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాచపాక నవనీత మహేష్ బరిలో నిలిచి పంచాయతీ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.అయినా కూడా అనాజ్ పూర్ గ్రామం ఓటర్లు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏర్పుల సుశీలపై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవనీత మహేష్ సుమారు 830 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి స్వగ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమిపాలు కావడం ఇక్కడ విశేషం.ఈ విషయం అనాజ్ పూర్ గ్రామంలో చర్చాంశనీయంగా మారింది.

## తారా నగర్ లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం

**- ఎస్ ఎన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 18(ప్రజాజ్యోతి):** తారా నగర్ లో మహా పడిపూజ కార్యక్రమాన్ని పవన్ కన్య స్వామి ఇంటిలో మహా పడిపూజ నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమానికి అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామి మాల ధారణ భక్తులందరూ అందరూ పాల్గొని ఈ పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. అయ్యప్ప భక్తులు అయ్యప్ప ఆటపాటలతో భక్తులందరూ పరవశించిపోయారు. ఈ పూజా కార్యక్రమంలో బుచ్చిరెడ్డి గురుస్వామి పృధ్వి గురుస్వామి ఇంకా బీహెచ్ఈఎల్ గురుస్వాముల ఆధ్వర్యంలో కన్య స్వాములు కత్తి స్వాములు గంటస్వాములు గదా స్వాములు గురు స్వాములు భక్తిశ్రద్ధలతో పాల్గొని ఈ పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎస్ ఎన్ రెడ్డి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## తలకొండపల్లి సింగిల్ విండో డైరెక్టర్ పదవికి రాజీనామా



**తలకొండపల్లి డిసెంబరు18 (ప్రజాజ్యోతి):**తలకొండపల్లి సింగిల్ విండో డైరెక్టర్గా ఇటీవల బాధ్యతలు నిర్వహించిన కటికేల శేఖర్ యాదవ్ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా తలకొండపల్లి గ్రామ సర్పంచిగా గెలుపొందడంతో బుధవారం సింగిల్ విండో డైరెక్టర్ పదవికి రాజీనామా చేశారు.సింగిల్ విండో సీఈఓ ప్రతాప్ రెడ్డికి కటికేల శేఖర్ యాదవ్ రాజీనామా పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ ఇచ్చిన రాజీనామాను సీఈఓ ప్రతాప్ రెడ్డి రాజీనామాను ఆమోదించారు.అనంతరం తలకొండపల్లి సర్పంచిగా గెలుపొందిన శేఖర్ యాదవ్ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎంఐఎంకు అనుకూలంగా జిహెచ్ఎంసి డివిజన్ల విభజన

**- శంషాబాద్ ను జోన్ గా ప్రకటించాలి**

**- శంషాబాద్ కు 10 ఏళ్లపాటు పన్నులు మినహాయింపు ఇవ్వాలి**

**-రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు చింతల నందకిషోర్**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)** ఎంఐఎంకు అనుకూలంగా జిహెచ్ఎంసి డివిజన్ల డి లిమిటేషన్ అంటూ రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు చింతల నందకిషోర్ అన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ జిహెచ్ఎంసి లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైతి శ్రీధర్ తో కలిసి గురువారం శంషాబాద్ లో విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతల నందకిషోర్ మాట్లాడారు.శంషాబాద్ ఇంకా గ్రామీణ ప్రాంతంలోనే ఉందని ఇంకా గ్రామాలలో వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారన్నారు ఇలాంటి సమయంలో మున్సిపాలిటీని తీసుకెళ్లి జిహెచ్ఎంసి లో విలీనం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. జిహెచ్ఎంసి లో విలీనం చేయడం ఎంఐఎం పార్టీకి అనుకూలంగా డివిజన్ల పునర్వ్యవస్థీకరణ చేశారన్నారు. శంషాబాద్లో 111 జీవో కారణంగా ఇంటి నిర్మాణాలకు అనుమతి ఇవ్వకుండా, ఇప్పుడు జిహెచ్ఎంసి లో విలీనం చేయడం ఏమిటి అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు కళ్ళు తెరిచి, శంషాబాద్ మున్సిపాలిటీ జిహెచ్ఎంసిలో విలీనం చేయకుండా మున్సిపాలిటీ గానే కొనసాగించాలన్నారు. లేని పక్షంలో శంషాబాద్ ను జోన్ గా ప్రకటించి శంషాబాద్ లో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని, శంషాబాద్ 10 ఏళ్ల పాటు ఇంటి పనులను మినహాయించాలన్నారు. లేనిపక్షంలో బిజెపి పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్, సుఖేందర్, రాకేష్, అనిల్, కుమార్, సంతోష్, శ్రీనివాస్, మల్లేష్, శ్రీకాంత్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసి హర్షం వ్యక్తంచేసి కృతజ్ఞతలు తెలిపినరంగారెడ్డి జిల్లా టీజీఓ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రామారావు శ్రీనేష్ కుమార్ నోరి



**మహేశ్వరం, కలెక్టరేట్ 18, (ప్రజా జ్యోతి)**హెచ్ఆర్ఏ 11% నుండి 24% కు పెరిగినందుకు జిల్లా కలెక్టర్ ను కలిసి హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపిన రంగారెడ్డి జిల్లా టీజీఓ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రామారావు, శ్రీనేష్ కుమార్ నోరి ఈరోజు జరిగిన రంగారెడ్డి జిల్లా టీజీవో కార్యవర్గ సమావేశంలో 24% హెచ్ఆర్ఏ పెరిగినందుకు జిల్లా కలెక్టర్ కు ఉద్యోగుల తరపున కృతజ్ఞతలు చెప్పాలని, ఈ విషయంలో సహకరించిన టీజీవో సెంట్రల్ అసోసియేషన్ కు కూడా ధన్యవాదాలు తెలపాలని ఏకగ్రీవంగా తీర్మానించనైనది. రిటైర్మెంట్ తర్వాత ఖాళీ అయిన అసోసియేట్ అధ్యక్ష పదవికి నూతనకంటి వెంకట్ ను అసోసియేట్ అధ్యక్షుడిగా నియమించుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు.తదుపరి జిహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు ఐడిఓసి, కొంగరకలాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఉద్యోగులకు హెచ్ఆర్ఏను 11% నుండి 24% కి పెంచినట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చినారు. ఇది తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం చొరవతో మాత్రమే జరిగింది. దీనికి తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం రంగారెడ్డి జిల్లా పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నామని దీనిపై తక్షణమే చర్యలు తీసుకున్నందుకు మరియు గత 3 సంవత్సరాలుగా (ఆర్థికంగా నష్టపోయిన) బాధపడుతున్న మా ఐడిఓసి కొంగరకళాన్ ఉద్యోగులకు పెద్ద ఉపశమనం ఇచ్చినందుకు మా జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి గారికి మేము హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఈ కార్యక్రమంలో నూతన కంటి వెంకట్, శాంతి శ్రీ, అనిత, రాకేష్, సైదమ్మ, పద్మావతి, బాలరాజ్ గౌడ్, బాలేశ్వరి, మసూద్ అలీ, పావని ఐడిఓసి ఉద్యోగులు పాల్గొన్నారు.

# బొటిక్ విల్లా కమ్యూనిటీ త్రివన తో హైదరాబాద్‌లో ప్రవేశించిన జిహెచ్ఆర్ ఇన్‌ఫ్రా



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ దక్షిణ భాగంలో తమ కొత్త విల్లా కమ్యూనిటీ, జిహెచ్ఆర్ త్రివనను ప్రారంభించినట్లు జిహెచ్ఆర్ ఇన్‌ఫ్రా వెల్లడించింది.ఇది తమ భవిష్యత్ నివాసితులను కనెక్టివిటీ,ప్రశాంతత యొక్క కూడలిలో ఉంచుతుంది.కేవలం 52 విల్లాలు మాత్రమే కలిగిన త్రివన, కాంతి ,వెంటిలేషన్ కోసం జాగ్రత్తగా రూపొందించిన దిశలను కలిగి ఉంటుంది.ఇది ఐజిబిసి గోల్డ్ ప్రీ-సర్టిఫికేషన్ ను లక్ష్యం చేసుకుంది. పని,ఆరోగ్యం కుటుంబ జీవితాన్ని ఆహ్లాదకరంగా మలిచే సమగ్ర సౌకర్యాలను కలిగిన జిహెచ్ఆర్ త్రివన దక్షిణ హైదరాబాద్ లో విల్లా విభాగంలో ఒక బోటిక్ ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది.ఈ కమ్యూనిటీ తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టిజి రెరా రిజిస్ట్రేషన్ నం.: పి 02400009860) వద్ద పూర్తిగా నమోదు చేయబడింది. దాదాపు 5.61 ఎకరాలలో విస్తరించి ఉన్న జిహెచ్ఆర్ త్రివనలో తూర్పు పడమర దిశలకు అభిముఖంగా ఆలోచనాత్మకంగా రూపొందించిన విల్లాలు ఉంటాయి.ఇవి గాలి సూర్యరశ్మి ధారాళంగా వచ్చేలా తీర్చిదిద్దబడ్డాయి.నాలుగు బెడ్‌రూమ్‌ల ఇళ్ళు 239 చదరపు గజాల విస్తీర్ణంలో ఉండగా, ఐదు బెడ్‌రూమ్‌ల ఇళ్ళు 304 చదరపు గజాల వరకు విస్తరించి, యజమానులకు బహుళ-తరాలు నివసించడానికి లేదా ఇంటి నుంచి పనిచేయటానికి అనువైన ప్రాంగణాన్ని అందిస్తాయి.ఈ గేటెడ్ ఎస్టేట్ మధ్యలో,15,000 చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న క్లబ్‌హౌస్ ఉంటుంది.దీనిలో జిమ్, ఇండోర్ గేమ్స్ లాంజ్‌లు,మల్టీపర్పస్ హాల్స్, ఏరోబిక్స్/యోగా హాల్, హాబీ,టేబుల్-టెన్నిస్ గదులు,బిలియర్డ్స్, కో-వర్కింగ్ స్పేస్, సన్ డెక్ మరియు బార్బెక్యూ పెవిలియన్‌లతో పాటుగా పెద్దవారికి పూల్ మరియు ప్రత్యేక పిల్లల పూల్ ఉంటాయి.ఆలోచనాత్మకంగా ప్రణాళిక చేయబడిన సౌకర్యాలు,అవసరమైన ముఖ్యమైన ఆకర్షణలు బిల్లా జీవనంలో విశాలతను కోరుకుంటున్నప్పటికీ పాఠశాలలు, ఆరోగ్య సంరక్షణ సదుపాయాలు, విమానాశ్రయానికి కనెక్టివిటీని కోరుకుంటున్న కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని జిహెచ్ఆర్ త్రివన రూపొందించబడింది.సమృద్ధిగా సహజ సిద్ధమైన కాంతి నుండి పొరుగువారితో ఆహ్లాదకరమైన సంభాషణలను ప్రోత్సహించే స్థలాల వరకు శ్రేయస్సును పెంపొందించడానికి మేము ప్రతి చదరపు అడుగును అందంగా తీర్చిదిద్దాము అని అన్నారు. మార్కెట్ డేటా మా ప్రాజెక్ట్ యొక్క సమయాన్ని నొక్కి చెబుతుంది.తాజా నరేడ్కో నైట్ ఫ్రాంక్ సెంటిమెంట్ ఇండెక్స్ ప్రకారం, ప్రీమియం,తక్కువ సాంద్రత గల గృహాలపై హైదరాబాద్‌లో ఉన్న ఆసక్తి కారణంగా,నివాస గృహ విభాగంలో విశ్వాసం విషయంలో భారత దేశంలో ఇతర అన్ని ప్రాంతాల కంటే దక్షిణ హైదరాబాద్ ముందుంది. జిహెచ్ఆర్ త్రివన యొక్క బోటిక్ స్కేల్,పెద్ద ఉపాధి కేంద్రాలకు దాని సామీప్యతతో కలిపి,రవాణా-సౌకర్యాలు అధికంగా కలిగిన ప్రదేశాలలో విశాలమైన ఇళ్ల కోసం పెరుగుతున్న ప్రాధాన్యతకు నేరుగా ప్రతిస్పందిస్తుంది,అని జిహెచ్ఆర్ ఇన్ ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ శ్ వి.శ్యామ్ సుందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# మంచి స్ఫూర్తితో గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

**- ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం**

**- కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం, డిసెంబర్ 18,(ప్రజా జ్యోతి)** కందుకూరు,మహేశ్వరం మండలాల్లో హోరాహోరీగా సాగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున నిలబెట్టిన అభ్యర్థులను అఖండ మేజార్టీతో గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి రెండు మండలాల్లో పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి హయాంలో గ్రామాలకు నిధులు, సంక్షేమ పథకాలు అందిస్తామని కె ఎల్ ఆర్ తెలిపారు. గెలుపు- ఓటములుసహజంఎన్నికల వేళ పార్టీలు, అభ్యర్థుల మధ్య పోటాపోటీ ప్రచారాలు, హోరాహోరీ ఎత్తుకు పైఎత్తులు, వాగ్దానాలు చేయటం, గెలుపు-ఓటములు సహజమని లక్ష్మారెడ్డి అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు, పల్లెల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. సంక్షేమ పథకాలను పేదలందరికీ అందిస్తామని కిచ్చెన్న తెలిపారు.కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా ప్రజల అభీష్టం మేరకు ప్రజాపాలన చేయాలని కె ఎల్ ఆర్ సూచించారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



# ప్రజలకు సుపరిపాలన అందించాలి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- ఎమ్మెల్యేను కలిసిన కౌకుంట్ల, గుండాల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు**



**చేవెళ్ల డిసెంబర్ 18(ప్రజా జ్యోతి):** నూతనంగా గెలుపొందిన సర్పంచులు ప్రజలకు సుపరిపాలన అందించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండలం లో గెలుపొందిన కౌకుంట్ల, గుండాల సర్పంచులు బార్ల పల్లి మల్లారెడ్డి,నక్క బుచ్చిరెడ్డి ఉప సర్పంచులు వార్డు సభ్యులతో కలిసి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచ్ లు ఉప సర్పంచులు వార్డు సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు సుపరిపాలన అందించాలని సూచించారు. సర్పంచ్ పదవి కాదని గ్రామ ప్రజలకు సేవ చేసే అవకాశం అని అన్నారు. గ్రామస్తులు మీపై ఉంచిన విశ్వాసం ఎంత గొప్పదని అ విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శకంగా గ్రామాభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలన్నారు. పంచాయతీ స్థాయిలో సమ్మర్థవంతమైన పాలన రాష్ట్ర అభివృద్ధికి పునాది అని అన్నారు. గ్రామాభివృద్ధి ద్యేయంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి కేంద్ర ప్రభుత్వానికి కోర్టు తీర్పు చెంపపెట్టు

- న్యాయమే గెలుస్తుందనీ ధీమా
-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- శంషాబాద్ లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ధర్నా
-పాల్గొన్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి, సర్పంచులు





**రాజేంద్రనగర్,డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)** బిజెపి కేంద్ర ప్రభుత్వానికి కోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నందున నిరసనగాకాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారంరంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని అంబేడ్కర్ విగ్రహ వద్ద కాంగ్రెస్ పార్టీ ధర్నా ఈ ధర్నా కార్యక్రవ ంలో ముఖ్య అతిథులుగా పాల్గొని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ముదిరాజ్ సంఘం కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూగాంధీ కుటుంబాన్ని వేధించడమే నేషనల్ హెరాల్డ్ కేసు లక్ష్యం అని కేవలం రాజకీయ ప్రతీకార దృక్పథంతోనే దీనిని దాఖలు చేశారన్నారు. కోర్టు తీసుకున్న ఈ నిర్ణయం నరేంద్ర మోడీ, అమిత్ షాలకు చెంపదెబ్బలాంటిదన్నారు. భవిష్యత్తులో ప్రజలను వేధించబోమని పేర్కొంటూ వారు రాజీనామా చేయాలి' అని ఆయన డిమాండ్ చేశారు.అలాగే నేషనల్ హెరాల్డ్ కేసు ఓ తప్పుడు కేసుగా అభివర్ణించారు. కేవలం రాజకీయ ప్రతీకారం, దురుద్దేశంతోనే ఈ కేసును కొనసాగించారని ఆయన ఆరోపించారు. 1938లో స్వాతంత్ర్య సమరయోధులు ఈ (నేషనల్ హెరాల్డ్) పత్రికను ప్రారంభించారనీ దీనిని బిజెపి ప్రభుత్వం ఇప్పుడు మనీలాండరింగ్ వంటి విషయాలతో ముడిపెట్టి అప్రతిష్టపాల్జేందుకు ప్రయత్నిస్తోందన్నారు. నిజం ఏమిటంటే ఈ కేసులో ఏమీ లేదనీ అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులను వేధించడమే, గాంధీ కుటుంబాన్ని అవమానించడమే బీజేపీ ఈ కేసును ఒక సమస్యగా మార్చడానికి ప్రయత్నిస్తోంది అని శంకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడానికి ఈడి ద్వారా కేసుల్ని పెట్టిస్తుందనీ కానీ ఢిల్లీ కోర్టు తీసుకున్న నిర్ణయంతో 'తీర్పు న్యాయానికి అనుకూలంగా వచ్చిందన్నారు. సత్యం గెలిచిందనీ కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ మండలాల మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన మహేశ్వరం మండలాల సర్పంచులను అభినందించినమహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్



**మహేశ్వరం, డిసెంబర్ 18,(ప్రజా జ్యోతి)**మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలో నిన్న జరిగినటువంటి సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థులు తమ వార్డు మెంబర్లతో కలిసి మండల అధ్యక్షులు యదీష్ ఆధ్వర్యంలో ఈరోజు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ని నియోజకవర్గం బిజెపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ పాలకవర్గాన్ని శ్రీరాములు ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు చేరేల కృషి చేయాలని సూచించారు. రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లోను ఇదే సత్తాను కొనసాగించి భారతీయ జనతా పార్టీకి అఖండ మెజారిటీని ఇవ్వాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో డబిల్ గుడా సర్పంచ్ బుగ్గాని యాదమ్మ యాదయ్య , పెద్దమ్మ తండా సర్పంచ్ రవి నాయక్ , గొల్లూరు సర్పంచ్ ధార నరసింహ, వార్డు మెంబర్లు, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, బీజేవైఎం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి గొప్ప విప్లవ నేత

ఆయన ఆశయ సిద్ధి కోసం కమ్యూనిస్టు నాయకులు పోరాడాలి
-సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి
సిపిఐ శత వారోత్సవాలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ లో సురవరం సుధాకర్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్
క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి,ఎమ్మెల్సీ నెలికంటి సత్యం







**రాజేంద్రనగర్, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)** సిపిఐ అగ్ర నాయకుడు అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి గొప్ప విప్లవ నేత అని ఆయన ఆశయ స్ఫూర్తి కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పోరాడాలి అని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.సిపిఐ శత వారోత్సవాలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లిలోని క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సురవరం సుధాకర్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పల్లా వెంకటరెడ్డి, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.ఫైనల్ మ్యాచ్ లో పర్వతాలు సూపర్ కింగ్స్ మరియు ఆల్ఫాతి రాయల్ కార్ సిసి టీములు ఫైనల్లో పోటీ పడ్డాయి. ఈ పోటీలో పర్వతాలు సూపర్ కింగ్స్ జట్టు ఛాంపియన్గా ఎన్నికైన ఎన్నికైన విన్నర్ టీం మొదటి ట్రోఫీని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూక్రీడలు మానసిక ఉత్తేజాన్ని దేహదాం ఢ్డి అని పెంచుతాయని, క్రీడలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలని అన్నారు. మండల కేంద్రానికి ఒక స్టేడియాన్ని నిర్మాణం చేస్తే గ్రామాలలోని యువతి,య ువకులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.ప్రపంచ దేశాలలో స్టేడియాలను అద్భుతంగా నిర్మాణం చేసి క్రీడాలను ప్రోత్సహిస్తుంటే మన ప్రభుత్వాలు మాత్రం క్రీడాకారులకు మోండి చేయి చూపడం బాధాకరమని ఆయన విమర్శించారు.ఎమ్మెల్సీ నెలికంటి సత్యం మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా పార్టీ నాయకత్వం క్రికెట్ పోటీలను నిర్వహించి యువతను క్రీడల వైపు వెళ్ళే విధంగా నిర్వహించిన జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమ ంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు,రామస్వామి, రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభు, లింగం, భారతరాజు, నరసింహ, యాదగిరి, రియాజ్, నరసింహారెడ్డి, సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, శేర్లింగంపల్లి మండల కార్యదర్శి చందు యాదవ్, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల,క్రికెట్ నిర్వాకులు ప్రవీణ్ కుమార్ గౌడ్, రాజేందర్ గౌడ్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లను శుభ్రం చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి

తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సేకరించాలి
బండ్లగూడ జాగిర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శరత్ చంద్ర
హైదర్ షాకోట్, గంధం గూడ, ద్వారకా నగర్ లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన
సర్కిల్ డిప్యూటీ కమీషనర్ శరత్ చంద్ర



**రాజేంద్రనగర్, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)** రోడ్లన్నీ శుభ్రం చేసేటప్పుడు పారిశుద్ధ కార్మికులు అప్రమత్తంగా ఉండాలని బండ్లగూడ జాగిర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు.గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని హైదర్ షాకోట్, గంధం గూడ, ద్వారకా నగర్ ప్రధాన రహదారిపై పారిశుద్ధ్య పనులను స్వీపింగ్ పనులు డిప్యూటీ కమిషనర్ శరత్ చంద్ర పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుద్ధ్యం విషయంలో అలసత్వం వహించకూడదని అలసత్వం వహించినట్లు తేలిక చర్యలు తప్పవు అన్నారు.ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. పారిశుద్ధ కార్మికులు కూడా ఇండ్లలోని చెత్తను తడి చెత్తను పొడి చెత్తను వేరుగా సేకరించాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు. రోడ్లపై చెత్త లేకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్లను శుభ్రం చేసే సమయంలో వాహనాలు వస్తుంటాయని వాటిని గమనించకుండా చేస్తే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.

# ఈ నెల 17 నుండి 21 వరకు లోక్ అదాలత్

## - రాజేంద్రనగర్ కోర్టు న్యాయమూర్తి రాధిక

**రాజేంద్రనగర్, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)** పెండింగ్ లో ఉన్న రాజీ పడదగిన కేసులను ఈ నెల 17 నుండి 21 వరకు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ కోర్టు భవనముల సముదాయం లో అర్జిదారు మరియు కక్షిదారులు వచ్చి వారి న్యాయవాదులను సంప్రదించి సివిల్ మరియు క్రిమినల్ కేసులు రాజీపడదగిన కేసులు పరిష్కరించుకోవచ్చని ఒక ప్రకటన లో రాజేంద్రనగర్ కోర్టు న్యాయమూర్తి రాధిక తెలియజేశారు.

# శ్రీ అయ్యప్ప స్వామి వారి 18వ మహా పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహణ





**బోయిన్‌పల్లి, డిసెంబర్ 18. (ప్రజా జ్యోతి):** శ్రీ మణికంఠ భక్త బృందం వారి ఆధ్వర్యంలో గురువారం సుభాష్ నగర్‌లోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం ఆవరణలో ఈరల్ల మల్లేష్ గురుస్వామి నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి వారి 18వ మహా పడిపూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓల్డ్ బోయిన్‌పల్లి 119వ డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో అయ్యప్ప దాసన్ కేశవ్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, జడల రమేష్ భజన బృందం ఆలపించిన అయ్యప్ప స్వామి భక్తి గీతాలు భక్తులను కట్టుకున్నాయి. కార్యక్రమంలో రాము , లింగం, రవి, రాజు, చెలిమిలి రాజు, ఈరల్ల శ్రీకాంత్, ఈరల్ల అజయ్ కుమార్ గురు స్వాములుఅలాగే పూజలో రాములు గురుస్వామి, అద్దాల శ్రీనివాస్ స్వామి, చందు యాదవ్, పోచయ్య, చందు తదితర గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని కలిసిన వీరన్నపల్లి నూతన గ్రామ సర్పంచ్

## - శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**తలకొండపల్లి డిసెంబరు18 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటిలలో నిలిచి కడారి రామకృష్ణ యాదవ్ విజయం సాధించారు. ఈ సందర్భంగా గురువారం నూతన సర్పంచ్ కడారి రామకృష్ణ యాదవ్ హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే సమక్ష ంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి శాలువాతో సన్మానం చేసి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్ప ంచ్ నాగమణి లింగం గౌడ్, వార్డు సభ్యులు మిన్నాల ఈదమయ్య, నూనె గణేష్, ఇస్లవత్ లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ బండారి కొండల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మిన్నాల వెంకటయ్య, సినియర్ నాయకులు బెక్కరీ సాయి రెడ్డి, నూనె రాఘవేందర్, అవుల శ్రీధర్, పెరుమల్ల కుమార్, గుండ్రతి మల్లేష్, మిన్నాల మహేష, బొల్లంపల్లి బిమయ్య, బొల్లంపల్లి లక్ష్మణ్, గన్నోజు రాఘవచారి, బొల్లంపల్లి యాదగిరి, ఆవుల నలహరి, మిన్నాల అజయ్ తదితరులు ఉన్నారు.

# శేరిలింగంపల్లిఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ లో ఉన్నారా?కాంగ్రెస్ పార్టీ లో ఉన్నారా?

## - స్పీకర్ నిర్ణయం ప్రకారం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ లొనే వున్నారు?



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ లొనే ఉంటే 21 తేదీ నాడు .కె.సి.ఆర్ అధ్యక్షతన బీ. ఆర్.ఎస్ భవన్ లో జరిగే సమావేశానికి బీ.ఆర్ ఎస్ కండువా కప్పు కొని సమావేశానికి హాజరు కావాలి అని బొబ్బ నవతారెడ్డి అన్నారు .బీ.ఆర్ ఎస్ పార్టీ సమావేశనికి మీరు హాజరు కానీ ఎడల శేరిలింగంపల్లి ప్రజలు బీ.ఆర్.ఎస్ పార్టీ లో మీరు వున్నారు అని ఎలా నమ్ముతారు..ఇప్పటి నుండి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరిగే బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యక్రమాలకు బీ.ఆర్. ఎస్ కండువా వేసుకొని పాల్గొనాలి.సర్వే నెంబర్ 307 గాజులరామరం, మీ కుటుంభం పేరు మీద ఉన్న భూమిని కాపాడుకోవడానికి మరియు శంషిగూడ సర్వే నం 57 లోని వివాద ప్రభుత్వ భూమిని పరిష్కరించు కోవడానికి కాంగ్రెస్ పార్టీ లోకి పోయారు అని ప్రజలు అనుకుంటున్నారు.మీ సహచర కుకట్పల్లి ఎమ్మెల్యే కృష్ణా రావు వారు ఐడిపిఎల్ భూములను అక్రమించాడు అని ఆరోపణలను ఆయన స్వయంగా కేంద్ర ప్రభుత్యానికి,రాష్ట్ర ప్రభుత్యానికి విజిలన్స్ కు తన మీద విచారణ జరిపి నిజానిజాలను నిరూపించాలని తన పై తానే లిఖితపూర్వకంగా విచారణ కోరడం జరిగినది. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది.శేరిలింగంపల్లి ప్రజల ఓట్లతో గెలిచి ఎమ్మెల్యే అయిన మీరు మీ మీద వచ్చిన ఆరోపణలను తప్పుడు సమాచారం అని నిరూపించుకొనుటకు.. ఎమ్మెల్యే కృష్ణ రావు లాగా మీరు కూడా రాష్ట్ర ప్రభుత్యానికి,కేంద్ర ప్రభుత్యానికి ,విజిలెన్స్ కు నీ పై ఆరోపణలను... విచారణ జరపాలని నిజానిజాలను నిరూపించాలని దర్యాపు సంస్థలను కోరి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోండి ... మీ కాంగ్రెస్ ప్రభుత్వం మీ వివాద భూముల పై విజిలెన్స్ విచారణ ఎందుకు వేయట లేదు అందుకే మీ పై వచ్చిన ఆరోపణలు నిజమే అని ప్రజలు నమ్మే అవకాశం ఉంది.నియోజవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ లో చేరాను అని ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా లో మీరు మాట్లాడిన వార్తలను ప్రజాలు విన్నారు,....చూసారు ..స్పీకర్ కోర్ట్ లో తీర్పు అనుకూలంగా వచ్చిన రాబోయే ఎన్నికలలో శేరిలింగంపల్లి ప్రజలు మీకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చి తగిన బుద్ధి చెబుతారు.బీ.ఆర్.ఎస్ పార్టీ కారు గుర్తు మీద ఓటు వేసి ఎమ్మెల్యే గెలిపించిన ప్రజలను అవమానించకుండా... నియోజకవర్గ%శీ% పరువు తీయకుండా... కాంగ్రెస్ పార్టీ లో చేరలేదని గుండె మీద చేయివేసికొని ప్రజలకు సమాధానం చెప్పాలని.అది నిజమే అని ప్రజలు నమ్మలంటే రేపటి నుండి బీ.ఆర్.ఎస్ పార్టీ కండువా వేసుకొని తిరగాలి అని, లేని యెడల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి శేరిలింగంపల్లి ప్రజల తీర్పు కోరాలని మేము శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులం,కార్యకర్తలం అందరం డిమాండ్ చేస్తున్నాం ..ఈ కార్యక్రమంలో సామ వెంకట్ రెడ్డి,బొబ్బ నవత రెడ్డి,కలిడింది,రోజా,వాలా హరీష్,రవి యాదవ్,సతీష్ రావు,శ్రీకాంత్ యాదవ్,పరనంది శ్రీకాంత్,సంతోష్ రెడ్డి,మల్లరెడ్డి,సంగా రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,శ్రీనివాస్,సుబ్బారాజు, సలీం,ప్రకాష్ ,ప్రమోద,వంశీ,అనంత రెడ్డి,శ్రీకాంత్ యాదవ్,నర్సింహ రెడ్డి,మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందన్న వాళ్లకు సర్పంచ్ ఎన్నికలే గుణపాఠం



## - రాష్ట్రంలో 40% పైగా టిఆర్ఎస్ సర్పంచులు గెలుపు
## - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు బహిరంగంగా చెప్పాలి
## - బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి
## - శంషాబాద్ లోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం

**రాజేంద్రనగర్, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందన్న వాళ్లకు సర్పంచ్ ఎన్నికలే గుణపాఠం చెప్పాయని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని కార్తీక్ రెడ్డి మాట్లాడారు.రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోయిందని ఎద్దేవా చేసిన నాయకులకు సర్పంచ్ ఎన్నికలు ఫలితాలే కనువిప్పు కలిగించాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికలలో దాదాపు 40 శాతం పైగా బిఆర్ఎస్ పార్టీ మద్దతు పలికిన సర్పంచులు గెలుపొందారు అన్నారు. రంగారెడ్డి జిల్లాలో 50% పైగా సర్పంచులు గెలుపొందారని, పరోక్షంగా మరో ఐదు శాతం సర్పంచులు గెలుపొందడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరంతరం పోరాడే పార్టీ కేవలం బిఆర్ఎస్ పార్టీ అన్నారు. గత రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం పాలన తో ప్రజలు విసిగిపోయారని దానివల్ల సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ పార్టీలో ఉన్నారని స్పీకర్ తీర్పునివ్వడం ప్రజాస్వామ్యానికి గుడ్డలి పెట్టు లాంటిది అన్నారు. రాజేంద్రనగర్ లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి ఎమ్మెల్యేగా ప్రకాష్ గౌడ్ ను గెలిపిస్తే ప్రజా తీర్పును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వ్యతిరేకించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. పార్టీ కిరాయిప్పుల కేసులో స్పీకర్ టిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ కాంగ్రెస్ ఫ్లెక్సీలు వేసుకుంటూ నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని చెప్పుకోవడం ప్రజలను అగౌరవపరచడమే అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన సొంత ప్రయోజనాల కొరకు పార్టీ మారి నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసారు అన్నారు. ఎమ్మెల్యే వైఫల్యం వల్లే శంషాబాద్ మున్సిపాలిటీకి నష్టం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, సీనియర్ నాయకులు దిద్యాల శ్రీనివాస్, బూర్కుంట సతీష్, కొనముల శ్రీనివాస్, కొలన్ ప్రదీప్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, నరేందర్, హనుమంతు, పవిత్ర సాగర్, వెంకటరెడ్డి, గుంటి చరణ్, రాఘవేందర్, గోపాల్, వీరాచారి, మురళి గౌడ్, రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# చీపునుంతల బిఆర్ఎస్ నాయకులకు సన్మానం





**తలకొండపల్లి డిసెంబరు18 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎర్ర నరోత్తం రెడ్డి అధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన ఉప సర్పంచ్ గుమ్మడి రాజు,వార్డు సభ్యులు మిద్దె సంతోషమల్లేష్,జీనుకుంట్ల రాజు,మోడమోని రాజు,అల్వాల్ రెడ్డిలు గురువారం తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వేంకటేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా గ్రామంలో స్థానిక సంస్థలలో గెలుపొందిన ఉప సర్పంచ్ గుమ్మడి రాజు,వార్డు సభ్యులు మిద్దె సంతోషమల్లేష్,జీనుకుంట్ల రాజు,మోడమోని రాజు,అల్వాల్ రెడ్డిలను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలని సూచించారు.అనంతరం గ్రామ బిఆర్ఎస్ నాయకులకు ఆయన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఎర్ర జనార్దన్ రెడ్డి,మాజీ సర్పంచ్ మండ్ల వెంకటయ్య,మాజీ వార్డ్ సభ్యులు బత్తుల బాలకుమార్ గౌడ్,గోసికె మల్లేష్,నిలకంటి శేఖర్నాయకులు మధు,గిరి ,శ్రీను, శేఖర్,శ్రీహరి,బాలకృష్ణ గౌడ్,కుమార్,కుర్మయ్య,దేవేందర్ యాదవ్,ప్రతీప్ రెడ్డి,శ్రీను,రామకృష్ణ,శేఖర్,చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# శబరి యాత్ర బస్సు ప్రయాణానికి ఆర్థిక సాయం చేసిన సిరిగిరి పురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్




**మహేశ్వరం, డిసెంబర్ 18,(ప్రజా జ్యోతి)** శబరిమలై బయలుదేరిన సిరిగిరి పురం గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాముల శబరి యాత్ర బస్సు ప్రయాణానికి సిరిగిరి పురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్ 2 లక్షల 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామం అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజ కార్యక్రమంలో సిరిగిరిపురం సన్నిధానం గురు స్వాముల ఆధ్వర్యంలో 32 మంది స్వాములకు వారి శబరి యాత్ర బస్సు ప్రయానానికి 2 లక్షల 60 వేల రూపాయలను మాజీ సర్పంచ్ కాసుల సురేష్ అందజేశారు. ఈ సందర్భంగా కాసుల సురేష్ మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి రావాలని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంత మంచి జరగాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించారు. అయ్యప్ప స్వాములు ఆర్థిక సాయం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని కాసుల సురేష్ అన్నారు.

# శంషాబాద్ జేఏసి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన జేఏసి నాయకులు

## - శంషాబాద్ ను జోన్ గా చేయాలి
## - చార్మినార్ జోన్ లో కలపొద్దు
## - శంషాబాద్ ను 5 డివిజన్స్ గా విభజించాలని ఎమ్మెల్యేకు వినతి



**రాజేంద్రనగర్, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ జోన్గా ప్రకటించి శంషాబాద్లో ఐదు డివిజన్లు ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం శంషాబాద్ జేఏసి ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ శంషాబాద్ జిహెచ్ఎంసిని చార్మినార్ జోన్లో కలపడం చాలా బాధాకరం అన్నారు. పేరు కాంచిన శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, నేషనల్ హైవే, బస్ స్టాప్ అన్ని సౌకర్యాలు కలిగిన శంషాబాద్ పాతబస్తీలో విలీనం చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల శంషాబాద్ ప్రజలు ఇబ్బందులకు గురవుతారని పేర్కొన్నారు.ఇప్పటికైనా శంషాబాద్ ను సపరేట్ జోన్ గా ఏర్పాటు చేయాలని కోరారు. డివిషన్ల విభజన అస్తవ్యస్తంగా ఉందన్నారు. మున్సిపాలిటీలో 50వేల తక్కువ ఓట్లు ఉంటే అక్కడ మూడు కార్పొరేట్లు చేశారు, 60 వేల ఓట్లు కలిగిన శంషాబాద్ మున్సిపాలిటీ జిహెచ్ఎంసిలో విలీనం చేసి కేవలం రెండు డివిజన్లు చేయడం ఏంటి అని ప్రశ్నించారు. శంషాబాద్ లో ఐదు డివిజన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ జేఏసీ అఖిలపక్షం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్సల్టెంట్ డెవలప్‌మెంటల్ పీడియాట్రీషియన్‌గా డాక్టర్ హేమ నళిని కంద్రు



**ఖైరతాబాద్, డిసెంబర్ 18(ప్రజాజ్యోతి) :** పిల్లలలో ఎదుగుదల సమస్యలను ముందస్తుగా గుర్తించడం, నిరూపితమైన చికిత్సా పద్ధతులు, సమగ్ర అభివృద్ధి సంరక్షణ పట్ల తమ నిబద్ధతను మరింత బలోపేతం చేస్తూ, వర్ణం చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ (దివీస్ ఫౌండేషన్ ఫర్ గిఫ్టెడ్ చిల్డ్రన్‌కి చెందిన ఓ విభాగం) డాక్టర్ హేమ నళిని కంద్రును కన్సల్టెంట్ డెవలప్‌మెంటల్ పీడియాట్రీషియన్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించిందని ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్బ ంగా వారు మాట్లాడుతూ పీడియాట్రిక్స్, డెవలప్‌మెంటల్ కేర్‌లో మూడు దశాబ్దాలకు పైగా అనుభవంతో, డాక్టర్ హేమ ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ , ఏడీహెచ్‌డీ, అభ్యాస వైకల్యాలు, ఎదుగుదల లోపం వంటి న్యూరో డెవల ప్‌మెంటల్ పరిస్థితుల నిర్వహణలో లోతైన క్లినికల్ నైపుణ్యాన్ని కలిగి ఉన్నారన్నారు.వర్ణం చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో, డాక్టర్ హేమ సమగ్ర అభివృద్ధి అంచనాలు, ముందస్తు రోగ నిర్ధారణ, తల్లిదండ్రుల మార్గదర్శకత్వం, బహుళ విభాగాల సంరక్షణ ప్రణాళికపై దృష్టి సారిస్తారు. దివీస్ ఫౌండేషన్‌కు చెందిన డాక్టర్ ప్రమోద్ గద్దం... డాక్టర్ హేమకు హృదయపూర్వక స్వాగతం తెలిపారన్నారు.డాక్టర్ హేమ ఇండియన్ అకాడమీ ఆఫ్ న్యూరోడెవలప్‌మెంటల్ పీడియాట్రిక్స్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఉన్నారు. పీడియాట్రీషియన్లు, మెడికల్ ఆఫీసర్లు, విద్యావేత్తలు, తల్లిదండ్రులకు డెవలప్‌మెంటల్ స్క్రీనింగ్, ముందస్తు జోక్యంపై శిక్షణ ఇవ్వడంలో కీలక పాత్ర పోషించారు.

# నూతన సర్పంచ్‌లు గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి



## - తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి ఉప్పల వేంకటేశ్



**తలకొండపల్లి డిసెంబరు18 (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలలో నూతనంగా గెలుపొందిన బిఆర్ఎస్ సర్పంచ్‌లు తమ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి ఉప్పల వేంకటేశ్ పిలుపునిచ్చారు.తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామ నూతన పాలకవర్గం మరియు బిఆర్ఎస్ నాయకులు బల్సులపల్లి తాండ ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు బిఆర్ఎస్ నాయకులు తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి ఉప్పల వేంకటేశ్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా నూతన పాలకవర్గంతో పాటు గ్రామ బిఆర్ఎస్ నాయకులను శాలువాతో సన్మానించి ఉప్పల వేంకటేశ్ శుభాకాంక్షలు తెలియజేశారు.తలకొండపల్లి మాజీ ఎంపీపీ గ్రామమైన జంగారెడ్డిపల్లిలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాసుల మల్లేష్ 300 మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్‌ను అభినందిం చారు..అనంతరం మండలంలోని బల్సులపల్లి తాండ గ్రామ నూతన ఉప సర్పంచ్ అగ్గి రాములు మరియు వార్డు సభ్యులు పి.ప్రశాంత్,అఖిలనరే ష్,ఈ.రవి,బి. సరితరమేష్, జె.రాంసింగ్,ఈ.కళశంకర్ వార్డు సభ్యులు ఉప్పల వేంకటేశ్‌ను మర్యాదపూర్వకంగా కలవడంతో వారిని అభినందించారు.అలాగే కొత్తగా ఎన్నుకోబడిన నాయకులు గ్రామాలను అభివృద్ధి వైపు నడిపించాలని ఉప్పల వెంకటేష్ సూచించారు.ప్రభుత్వం ద్వారా వచ్చిన ప్రతి పథకాన్ని పేద ప్రజలకు అందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్‌తో పాటు జంగారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ మల్లేష్,ఉప సర్పంచ్ మంజుల వెంకట్‌రెడ్డి,వార్డు సభ్యులు తిరుమణి శేఖర్ గౌడ్,రజిత రమేష్,పావని కృష్ణ,లక్ష్మి కృష్ణయ్య,మనోహర్ మరియు బల్సులపల్లి తాండ నాయకులు దేశ్య,కిషన్,వెంకటేష్,రాజేష్, రవి,కేశ్య,చంద్రు,శ్రీను,యాదగిరి,శ్రీనివాస్,భాస్కర్ ఆయా గ్రామాల పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో స్వేరో సర్కిల్ ప్రారంభం



**తలకొండపల్లి డిసెంబరు18 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని అంబేద్కర్ భవనంలో స్వేరో సర్కిల్ కేంద్రాన్ని గురువారం తలకొండపల్లి స్వేరో సర్కిల్ చైర్మన్ పెరుమాళ్ల సురేష్ ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గురుకుల పాఠశాల్లో సీట్లు సాధించడం కోసం నాలుగవ తరగతి విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి వారిని గురుకుల ఎంట్రన్స్ రాయించి గురుకులంలో సీట్లు సాధించడం కోసం విద్యార్థులకు అవగాహన సదస్సు మరియు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.తలకొండపల్లి మండలంలో గ్రామీణ పేద విద్యార్థులు ఈ ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

### - అంతరం గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి



**చేవెళ్ల డిసెంబర్ 18(ప్రజా జ్యోతి):** ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అంతరం గ్రామాన్ని ఆదర్శంగా నిలుపుతానని అంతరం గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి అన్నారు. రెండో దశ ఎన్నికలలో చేవెళ్ల మండలం అంతరం గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి,10 వార్డులు క్వీన్ స్లిప్ చేసి విజయ డంక మోగించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ రామస్వామి కావలి వెంకటేష్ మాట్లాడుతూ... ప్రజల నమ్మకాన్ని నిలబెడతామన్నారు. ఎన్నికల హామీలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తామని తెలిపారు. గ్రామంలో అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా పూర్తి చేస్తామని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మాకు అవకాశం ఇచ్చిన అంతరం గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మీకు రుణపడి ఉంటామన్నారు. వార్డు సభ్యులు నాగారం బాలకృష్ణ, జుట్టు సుధాకర్, జుట్టు జయమ్మ, తెలుగు లక్ష్మి, నడికుడే సంజయ్ కుమార్, మంగళరం అంజమ్మ నాగారం ప్రవీణ్ కుమార్, ఆవుల సునీత గాదే అశోక్ అందరి సహకారంతో అంతం ం గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు.

# అధైర్య పడోద్దు నాయకులందరికి అండగా ఉంటా

### - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**తలకొండపల్లి డిసెంబరు18 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసి ఓటమి పాలయిన సర్పంచ్ అభ్యర్థులు ఎవ్వరూ అధైర్య పడోద్దని వారందరికీ అండగా ఉంటామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ముక్తాల అనంత నరసింహులు గౌడ్ స్థానిక సంస్థల ఎన్నికలలో అతి తక్కువ ఓట్లతో స్వల్ప ఓటమి పాలయ్యారు.ఈ సందర్భంగా గురువారం హైదరాబాదులోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు.స్థానికంలో జరిగిన ఓటమి విషయాల ను ఎమ్మెల్యేకు ముక్తాల అనంత నరసింహులు గౌడ్ వివరించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసి ఓటమి పాలయిన సర్పంచ్ అభ్యర్థులు ఎవ్వరూ అధైర్య పడోద్దని వారందరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఆయా గ్రామంలోని కార్యకర్తలందరికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎవ్వరూ అధైర్య పడద్దోని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ముక్తాల అనంత నరసింహులు గౌడ్ గారు తెలిపారు.

# వ్యక్తి ఆ దృశ్యం



**మొయినాబాద్ డిసెంబర్ 18 ( ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని యెన్కెపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల శ్రీకాంత్ వయస్సు ( 35) బుధవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లాడు, రాత్రి అయినా తిరిగి ఇంటికి రాలేదని అతని భార్య పెండ్యాల నీతూ తన భర్త ఫోన్ చేసిన కలకపోవడంతో తనా భర్త కోసం బంధుమిత్రులకు ఫోన్ చేసి ఆచూకీ తెలియకపోవడంతో మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది, ఫిర్యాదు దారులు చెప్పిన వివరాల ప్రకారం పోలీస్ వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు,

# రాజకీయంగా ఎదుర్కోలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న మోడీ ప్రభుత్వం

### - టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివకుమార్



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి)** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివకుమార్ మోడీ ప్రభుత్వం పై తీవ్రంగా మండిపడ్డారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లపై కక్ష సాధింపు చర్యలకు నిరసనగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర (టియుఎఫ్ఐడిసి)కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్ లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి,టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివకుమార్,షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విచ్చేసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్త కుర్మా శివకుమార్ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పై తీవ్రంగా మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు,మున్సిపల్ పార్టీ, డివిజన్ ప్రెసిడెంట్లు మహిళా విభాగం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి

### - గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

### - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**తలకొండపల్లి డిసెంబరు18 (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన నూతన సర్పంచులు ఆయా గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి స్థానికంలో సర్పంచ్‌గా గెలిచిన మెరిగా భారతమ్మ గోపాల్,ఉప సర్పంచ్ తడసిన జ్యోతి ప్రదీప్ రెడ్డిలతో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని గురువారం హైదరాబాద ంలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని తెలిపారు.గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే నా బాధ్యతన్నారు.ఎన్నికల్లో గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దలు నాయకులు,యువకులు తదితరులు ఉన్నారు.



# మహేశ్వరం సర్పంచ్ గా మునగపాటి నవీన్ భారీ విజయం

### - మహేశ్వరం గడ్డ బిఆర్ఎస్ అడ్డ అని నిరూపించిన బిఆర్ఎస్ నాయకులు

### - మహేశ్వరంలో ఎగిరిన బిఆర్ఎస్ జండా

### - మునగపాటి నవీన్ గెలుపుతో మహేశ్వరంలో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు





**ం మహేశ్వరం, డిసెంబర్ 18, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మునగపాటి నవీన్ భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలిచారు. మహేశ్వరంలో సర్పంచ్ అభ్యర్థులుగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి కాకి ఈశ్వర్, బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి పోతర్ల సుదర్శన్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీని బలపరిచిన అభ్యర్థి మునగపాటి నవీన్ ముగ్గురు పోటీపడ్డారు. ఉత్కంఠ బరితంగా జరిగిన పోరులో చివరకు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మునగపాటి నవీన్ భారీ మెజార్టీతో గెలుపొందారు. బిజెపి అభ్యర్థి సుదర్శన్ యాదవ్ పై 1187 కోట్లతో నవీన్ పొందారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాకి ఈశ్వర్ మూడో స్థానానికి చేరుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తూ ఎవరికి అంతు చిక్కని విధంగా ప్రశాంతంగా నిదానంగా తమ పని తాము చేసుకుంటూ ఓటర్లను ఆకట్టుకుంటూ గ్రామంలో అన్ని కుల సంఘాలను కలిసి బీఆర్ఎస్ కు ఓటు పడే విధంగా అన్ని రకాలుగా ప్రయత్నం చేసి విజయం సాధించారు. అందుకే బిఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధించింది. దీనికి ముఖ్యంగా సీనియర్ నాయకులు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ఇతర పార్టీలకు అంచనాలను తారుమారు చేస్తూ తమ వ్యూహాన్ని రచించి గెలుపు దశగా ప్రయత్నం చేసి విజయం సాధించారు. మహేశ్వరం గడ్డ బిఆర్ఎస్ అడ్డా అని మరోసారి నిరూపించుకున్నారు. స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో పార్టీకి చెందిన వార్డు సభ్యులు 09 మంది వార్డు సభ్యులు గెలుపొందగా, బిజెపి 3 ముగ్గురు వార్డు సభ్యులు గెలుపొందగా,2 ఇద్దరు కాంగ్రెస్ వార్డు సభ్యులు గెలుపొందారు. బిఆర్ఎస్ విజయం సాధించడంతో మహేశ్వరంలో టిఆర్ఎస్ నాయకుల సంబరాలు అంబరాన్ని అంటాయి మహేశ్వరంలో టిఆర్ఎస్ ఘన విజయం సాధించడం పట్ల నాయకులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.

# ఓల్డ్ బోయిన్ పల్లి హాస్మత్‌పేట్ బోయిన్ చెరువు కబ్జాపూర్లో మారింది బీజేవైఎం నేత కన్నె ప్రకాష్ ఆందోళన

**బోయిన్ పల్లి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి పరిధిలోని హస్మత్‌పేట్ చెరువు అక్రమ కబ్జాలకు గురై, క్రమంగా కబ్జాపూర్లో మారిపోతున్నదని బీజేవైఎం (భారతీయ జనతా యువ మోర్చా) నేత కన్నె ప్రకాష్ గురువారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బోయిన్ చెరువు పరిరక్షణలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన విమర్శించారు.చెరువు చుట్టుపక్కల అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయని, సహజంగా నిల్వ ఉండాల్సిన వర్షపు నీటి ప్రవాహ మార్గాలు మూసివేయబడుతున్నాయని తెలిపారు. దీని వల్ల సమీప కాలనీల్లో వర్షాకాలంలో నీటి నిల్వలు, మురుగు సమస్యలు తలెత్తుతున్నాయని, భవిష్యతులో వరద ముప్పు కూడా పొంచి ఉందని హెచ్చరించారు.హాస్మత్‌పేట్ చెరువు ప్రాంతం పర్యావరణ పరంగా ఎంతో కీలకమని, ఇది భూగర్భ జలాల పెంపు, ఉష్ణోగ్రత నియంత్రణ, జీవ వైవిధ్యానికి ఆధారమని కన్య ప్రకాష్ పేర్కొన్నారు. అయినప్పటికీ అక్రమ కబ్జాదారులపై చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు.తక్షణమే చెరువు సరిహద్దులను గుర్తించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, అక్రమ నిర్మాణాలను తొలగించి చెరువును పునరుద్ధరించాలని సంబంధిత అధికారులను





ఆయన డిమాండ్ చేశారు. అవసరమైతే బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. స్థానికులు కూడా చెరువు పరిరక్షణకు కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# వర్ణం చైల్డ్ డెవలప్‌మెంట్ పీడియాట్రీషియన్‌గా డా.హేమ నళిని కంద్రు



**హైదరాబాద్, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** పిల్లలలో ఎదుగుదల సమస్యలను ముందస్తుగా గుర్తించడం, చికిత్సా పద్ధతులు, సమగ్ర అభివృద్ధి సంరక్షణ పట్ల తమ నిబద్ధతను మరింత బలోపేతం చేసేందుకు వర్ణం చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్(దివీస్ ఫౌండేషన్ ఫర్ గిఫ్టెడ్ చిల్డ్రన్‌కి చెందిన ఓ విభాగం) డాక్టర్ హేమ నళిని కంద్రును కన్సల్టెంట్ డెవలప్‌మెంటల్ పీడియాట్రీషియన్‌గా నియమించినట్లు దివీస్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ ప్రమోద్ గడ్డం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ హేమ ప్రస్తుతం ఇండియన్ అకాడమీ ఆఫ్ న్యూరోడెవలప్‌మెంటల్ పీడియాట్రిక్స్(ఐఏపిఎన్డీపీ) తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఉన్నారని చెప్పారు. పీడియాట్రీషి యన్లు, మెడికల్ ఆఫీసర్లు, విద్యావేత్తలు, తల్లిదండ్రులకు డెవలప్‌మెంటల్ స్క్రీనింగ్, ముందస్తు జోక్యంపై శిక్షణ ఇవ్వడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్ళుగా సోనియా, రాహుల్ లను వేధిస్తున్నందుకు నిరసన

**- సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ. కేసులను కోర్టు తప్పు పట్టినందుకు**

**- డిసిసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ధర్నా**

**కూకట్ పల్లి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్ళుగా కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా, రాహుల్ లపై డిడి కేసులను కోర్టు తప్పు పట్టినందుకు గురువారం డిసిసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు మోతే రోహిత్ తో టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార



ప్రతినిధి సత్యం శ్రీరంగం, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ తో పాటు పలువురు కార్పొరేషన్ల చైర్మన్లు యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు. ఐ నాయకులు, మైనార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురా లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రేపు వికారాబాద్‌లో జాబ్ మేళా

**- జిల్లా ఎంప్లాయిమెంట్ శాఖ అధికారి అబ్దుస్ సుభాన్**



వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 18(ప్రజా జ్యోతి): నేయు ల్యాండ్ లాబ ొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్‌లో ఉద్యోగాల భర్తీకి ఈ నెల డిసెంబర్ 20 (శనివారం) ఉదయం 10.30 గంటలకు ఐటీఐ క్యాంపస్, జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం వికారాబాద్‌లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి అబ్దుస్ సుభాన్ తెలిపారు. ఈ మేళాలో 18%-%23 సంవత్సరాల వయసు కలిగిన వారికి 50కి పైగా ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. ఇంటర్ (ఎంపీసీ, బైపిసి, ఎం ఎల్ టి), బీఎస్సీ కెమిస్ట్రీ అర్హత కలిగిన వారు పాల్గొనవచ్చు. ఎంపికైన వారికి హైదరాబాద్‌లో ఉద్యోగం, ఉచిత రవాణా మరియు భోజన సదుపాయం కల్పిస్తారు.ఇతర వివరాలకు మియా సాబ్ 9676047444 ను సంప్రదించాలని సూచించారు.

# ఎల్లమ్మబండ ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీరుస్తా

**- కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో నష్టపోయిన వారికి టి.డి.ఆర్ లు అందేలా ప్రయత్నం చేసి, శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ తో, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి నష్టపరిహారం ఇపిస్తానని అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తెలియచేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది, విస్తరణ పనులు వేగంగా చేసి ఎల్లమ్మబండ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తొలగిస్తామని అన్నారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని,



మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# 5 ఏళ్ల కాంగ్రెస్ కంచుకోటకు బద్దలు తొండపల్లిలో బీఆర్ఎస్ చరిత్రాత్మక విజయం





**పరిగి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):** పరిగి మండలం తొండపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది. గత 35 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా పేరొందిన తొండపల్లి గ్రామంలో ఈసారి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుర్రంపల్లి కృష్ణ 118 ఓట్ల మెజారిటీతో గెలుపొం దా రు.ఈ విజయం పరిగి మం డల రా జకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు. గ్రామ ప్రజల విశ్వాసాన్ని పొందిన గ ుర్రంపల్లి కృష్ణ విజయం వెనుక పార్టీ శ్రేణుల కృషి, ప్రజల మద్దతు ప్రధాన కార ణాలని స్థానిక నాయకులు తెలిపారు.పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సర్పంచ్ గుర్ర ం పల్లి కృష్ణ కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ గ్రా మ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. బీఆర్ఎస్ పార్టీ సాధించిన ఈ చారిత్రాత్మక విజయం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

# మరనాత విశ్వస సమాజం అనాథ ఆశ్రమంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**

**కూకట్ పల్లి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :** oకూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలాజీ నగర్ డివిజన్ లో మరనాత విశ్వస సమాజం అనాథ ఆశ్రమంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీ త రవి ఆధ్వర్యంలో అనాథ పిల్లలతో కేక్ కట్ చేయించి, రెండు నెలలకు సరిపడ నిత్య వసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ప్రజలం దరికీ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు అనాథ పిల్లలతో జరుపు కోవడం సంతోషకరమని ప్రజల oదరూ సుఖ సంతోషాలతో ఉండాలని మరొకసారి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ నిరీక్షణ కుమా ర్ కంచర్ల, శ్రీనివాస్ చారి, అనిల్, సుదర్శన్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

